రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## వికలాంగుడి దారుణ హత్య

**మొయినాబాద్ అక్టోబర్ 06, ప్రభాతవార్త :** వికలాంగుడి దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, సిఐ లక్ష్మిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేకగూడం మణ్యయ భార్య మంజుల ఇచ్చిన పిర్యాదుమేరకు, మండలంలలోని అమీర్‌గూడ గ్రామానికి చెందిన మేకగూడ మాణ్యయ్య (50) గురువారం ఉదయం 11 గంటల సమయంలో తన యొక్క మోటార్ సైకిల్ పైన మొయినాబాద్ వెళ్లినాడు మధాహ్నం అయిన ఇవంటికి తిరిగి రాలేదు, అంతలోనే మా కులస్థుడైన మేకగూడం మల్లేష్ ఇంటికి రాగ నాభర్త ఫోన్ లిఫ్ట్‌చేయలేదు, ఇంటికి తిరిగి రాలేదు, నాయొక్క భర్తను వెతికి పెట్టమని అతనికి చెప్పాను, నాకుతెలిసి నాభర్త మాణ్యయ్య, రమేష్ ఇద్దరు కలిసి వారు ఎప్పుడు కూర్చోని తాగేస్థలం పెద్దమంగళారం గ్రామపంచాయితీలోని ప్రిమియర్ ఎంక్లేవ్‌లోని కలిసి తాగేవారని అన్నారు, అక్కడికి వెళ్లి వెతుకుతుండగా వెంచర్ చివరలో నా భర్త విగత జీవిగా పడిఉన్నాడు, నాభర్త మేకగూడ రమేష్‌కు 3 లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చినాడు ఇట్టివిషయంలో గోడవజరిగి నా భర్తను గోంతుకోసి చంపినాడని అతని పై అనుమానం ఉందని పోలీసులకు తెలుపడంతో ఇట్టి విషయం పై సిఐ లక్ష్మిరెడ్డి కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## మున్సిపల్ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సస్పెన్షన్

-పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం: బండారి

-మంత్రి ఆదేశాలతోనే క్రమశిక్షణ చర్య

**ఘట్‌కేసర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు పార్టీ నేతలను దూషించిన కారణంగా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు. రాధాకృష్ణ పనితీరుపై రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా నాయకులతో చర్చించిన అనంతరం మంత్రి ఆదేశాల మేరకు ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకున్నామని తెలిపారు. మున్సిపల్‌లో పార్టీ నియమావళి ప్రకారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నడచుకోవాలని వ్యతిరేకంగా పని చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పక ఉంటాయని శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు.

# జిల్లాలో భారీ వర్షం



వరదనీటితో జలమయమైన బాలాజీనగర్ కాలనీ

-కొడంగల్‌లో 10 సెంటీమీటర్ల భారీ వర్షం -పొంగి పొర్లిన పాటుకాల్వలు -లోతట్టు ప్రాంతాలు జలమయం

-పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు -సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు

-నీటి మునిగిన ప్రాంతాల్లో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పర్యటన



వరదనీటితో కొట్టుకుపోయిన కట్టుకాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



నాజ్‌ఖాన్‌పల్లి రోడ్డుపై ఉదృతంగా ప్రవహిస్తున్న వరదనీరు

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో కొడంగల్ నియోజకవర్గంలో గతీ రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. అర్ధరాత్రి నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన 10 సెంటిమీటర్ల భారీ వర్షానికి కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాటుకాల్వలు పొంగి పొర్లడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. పట్టణంలోని బాలాజీనగర్ ప్రాంతంలోని పలు ఇళ్ళలోకి వరదనీరు భారీగా చేరుకోవడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీశారు. కొడంగల్ పెద్దచెర్వుకు నీరు ప్రవహించే కట్టుకాల్వ పొంగిపొర్లడంతో కుమ్మరివాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఓ పక్క అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షం కురువడం మరోపక్క వరదనీరు ఇళ్ళలోకి భారీగా చేరుకోవడం అదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిమ్మచీకట్లో తలదాచుకునేందుకు వీలు లేని పరిస్థితిలో కాలనీవాసులు నానా అవస్థలు పడ్డారు. వరదనీరు ఇళ్ళలోకి రావడంతో ఇంట్లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వస్తువులు, వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయినట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయంత తెలుసుకున్న మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్‌చెర్మెన్ ఉషా రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌రావుయాదవ్, శంకర్‌నాయక్, రహెత్‌బేగం, కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, మున్సిపల్ కమీషనర్ నాగరాజులు బాలాజీనగర్ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఇళ్ళలోకి చేరుకున్న వరదనీటిని బయటకు పంపేందుకు జేసీబీ, హిటాచీల సహాయంతో ముమ్మరంగా చర్యలు చేపట్టారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అక్కడే ఉండి వరదనీటిని తొలగించే ప్రయత్నాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హుటాహుటిన హైద్రాబాద్ నుంచి కొడంగల్‌కు చేరుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ, ఆర్ అండ్‌బీ, మున్సిపల్, తహశీల్దార్, ఎంపీడీఓ తదితర శాఖల అధికారులతో సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్‌లో నీట మునిగిన ఇళ్ళను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. దీంతో బాధితులు తమగోడును ఎమ్మెల్యే ముందు వెళ్ళబోసుకున్నారు. భారీ వర్షానికి సర్వం కోల్పోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృషికి తీసుకువచ్చారు. అంతేగాక దీపావళి పండుగను పురస్కరించుకొని తయారు చేసిన దీపాలు, కుండలు వరదనీటిలో కొట్టుకుపోయి తీరని నష్టం మిగిల్చిందని బాధితులు వాపోయారు. వరద నష్టంపై ఎమ్మెల్యే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే బాధితుల వివరాలను సేకరించాలని ఎంపీడీఓ పాండును ఆదేశించడంతో పాటు జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించి బాధితులకు భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారీ వర్షానికి బాలాజీనగర్ ప్రాంతం అతలాకుతలమైందని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న సుమారు 40 ఇళ్ళ యజమానులకు తక్షణ సహాయం కింద ఒక్కొరికి రూ. 4వేలు చోప్పున నగదు ఆర్థిక సహాయంతో పాటు 35 కిలోల బియ్యం అందిస్తామన్నారు. అలాగే కులవృత్తితో జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి శాలివాహనులను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అంతేగాక ఇళ్ళు కోల్పోయిన బాధితులకు డబుల్‌బెడ్ రూం ఇళ్ళు మంజూరీ చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇదిలావుండగా భారీ వర్షానికి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం మండల పరిధిలోని పర్సాపూర్, హస్నాబాద్ చెర్వులను ఎమ్మెల్యే పరిశీలించారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొడంగల్ నుంచి నాజ్‌ఖాన్‌పల్లి, గుండ్లకుంట, బొంరాస్‌పేట్ మెట్లకుంట, మహంతిపూర్ నుంచి బొంరాస్‌పేట్, కొత్తూర్ నుంచి నాగిరెడ్డిపల్లి, బురాన్‌పూర్ నుంచి మదనపల్లికి వెళ్లే రహదారులపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావు యాదవ్, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్, మాజీ జడ్పీవైస్ చెర్మేన్ క్రిష్ణ, ఎంపీడీఓ పాండు, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

**బాధితులకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ రవీంద్రయాదవ్ ఆహార పదార్థాలు అందజేతః**

భారీ వర్షాలతో ఇళ్ళలోకి వరదనీరు చేరుకొని అతలాకుతలమైన బాలాజీనగర్ ప్రాంతంలోని బాధితులకు జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ రవీంద్రయాదవ్ ఆహార పదార్థలు అందిస్తు తన ఉదారతను చాటుకున్నారు. గురువారం జలమయమైన ప్రాంతంలో ఆయన పర్యటించి తన వంతుగా భోజన ప్యాకెట్‌లను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే బాధ్యత స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ఆనంద్‌లోహోటీ, కట్కం శివకుమార్, దుబ్బాస్ క్రిష్ణారావు, కిట్టుస్వామి, కానుకుర్తి రమేష్ తదితరులు బాధితులకు పులిహోర ప్యాకెట్‌లను అందించారు.

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కుంభవర్షం కురిసింది. బుధవారం అర్ధ రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షానికి జిల్లాలోని పలు ప్రాంతంలో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. నీటి ఉదృతికి పలు ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని తాండూరు ప్రాంతంలో కాగ్నా, కాకరవేణి నదులు ఉప్పొంగా ప్రవహించాయి. భారీ వర్షానికి జిల్లాలోని పరిగి, వికారాబాద్, కొడంగల్ ధారూర్ మండలాల్లోని వాగులు పొంగి పొర్లుతున్నాయి, పలు ప్రాంతాల్లో పంట పొలాలు వరదనీటిలో మునిగిపోయాయి. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. మర్పల్లిలో 10.0 మి.మీ, మోమిన్‌పేట్‌లో 3.0 మి.మీ, నవాబ్‌పేట్‌లో 35.0 మి.మీ, వికారాబాద్‌లో 52.1 మి.మీ, పూడూరులో 71.5 మి.మీ, పరిగిలో 74. 6 మి.మీ, కుల్కచర్ల 61.9 మి.మీ, దోమ 25.8 మి.మీ, దారూర్ 68.8 మి.మీ, బంట్వారం 6.0 మి.మీ, తాండూరులో 28.8 మి.మీ, యాలాల 37.6 మి.మీ, పెద్దేముల్ 34.4 మి.మీ, బషీరాబాద్ 17.3 మి.మీ, బొంరాస్‌పేట్ 31.0 మి.మీ, కొడంగల్‌లో 93.8 మి.మీ, దౌల్తాబాద్‌లో 30.0 మి.మీ వర్షాపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



పొంగిపొర్లుతున్న వాగులు.



పొంగిపొర్లుతున్న వాగులు.

## టిఆర్ఎస్ ఇక బిఆర్ఎస్ జాతీయ పార్టీ

-పేరు మారటంతో గులాబి శ్రేణుల సంబరాలు



శామీర్‌పేటలో టిఆర్ఎస్ ఇక బిఆర్ఎస్‌గ మారటంతో గులాబి శ్రేణులు సంబరాలు జరుపుకున్న దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) ఇక భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) జాతీయ పార్టీగ రూపకల్పన (నామకరణం) జరగటంతో గులాబి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దసరాపండుగను పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ జాతీయ పార్టీగ అధికారికంగ ప్రకటించటంతో ఆ వెంటనే శామీర్‌పేట ఉమ్మడి మండలంలో వారు హర్షం వ్యక్తం చేస్తూ గులాబి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు పేల్చి ఘనంగ సంబరాలు జరుపుకున్నారు. శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంత ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. దేశ్‌కీ నేతగా సిఎం కెసిఆర్ రాణించనున్నారని పలువురు నాయకులు పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఇక బిఆర్ఎస్ జాతీయ పార్టీగ మారటంతో గులాబి శ్రేణులు అంత నినాదాలు చేస్తూ టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్‌తో పాటు, ఉపసర్పంచు ఎన్.రమేశ్, వార్డుసభ్యులు డి.నవీన్, డి.శ్రీకాంత్ గౌడ్, ఉమర్, మండల నాయకులు డి.శ్రీకాంత్‌గౌడ్, పార్టీ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, మేడి రవి, మేడి భాస్కర్, పవన్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో మున్సిపాల్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిఆర్ఎస్ జాతీయ పార్టీగ మారటంతో గులాబి శ్రేణులు అంత సంతోషంతో ఉండి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా జాతీయ పార్టీ నిర్మాణం జరగటం చారిత్రాత్మకమని అన్నారు. దీనిలో ఆయనతో పాటు మున్సిపాల్టీ కౌన్సిలర్ హరిబాబు, గులాబి నాయకులు పి.వీరారెడ్డి, జి.కృష్ణారెడ్డి, కె.అంజనేయులు, రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని హర్షం వ్యక్తం చేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మూడుచింతలపల్లి మండలంలోనూ గులాబి శ్రేణులు టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గ మారటంతో హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**..ఘనంగ జరిగిన దసరా పండుగ వేడుకలు..**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి దసరా పండుగను ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగ ప్రజలు ఒకరినొకరు ఆప్యాయతతో, ప్రేమలతో కలుసుకుని ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి పూజలు అందుకున్న శ్రీదుర్గామాత విగ్రహాలను గురువారం చెరువులలో నిర్వాహకులు పూజలు చేసి నిమజ్జనం చేశారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, భక్తులు, నిర్వాహకులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ పలు గ్రామాల్లో విజయదశమి (దసరా పండుగ)ను పురస్కరించుకుని రావణాసురుని బొమ్మలను దహనం చేశారు.



తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో గులాబి శ్రేణులు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న దృశ్యం

## భక్తితోనే సుఖ శాంతులు..

-ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి

-టీసీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని టీసీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అమ్మవార్లను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ శాంతులతో పాటు అష్టయిష్వర్యాలు సమకూరుతాయని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్‌లోని శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పంచామృతాలను టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, జయప్రకాష్‌జైన్ (పప్పుసేట్) దంపతులు తీసుకొచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ శాంతిని కాంక్షించి ప్రజలంతా భక్తి భావంతోముందుకు సాగాలని ఆయన సూచించారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకం చేసిన టీసీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, జయప్రకాష్‌జైన్‌ను ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలతలు శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, సర్పంచ్ తులసీరాంనాయక్, ప్రధాన అర్చకులు మాధారం యాదగిరి, నాయకులు యాట నర్సింహ్మాగౌడ్, బిక్యానాయక్, జగన్‌గౌడ్, అభినవ్, ప్రవీణ్, జవహార్‌లాల్, పాండునాయక్, శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు అయిల్ల లక్ష్మమ్మ, అయిల్ల పద్మశ్రీ, సురేష్, రాజు, ప్రవీణ్, కరుశ్రీ, ఉమాదేవీ, రేణుకాదేవీ, ప్రధాన అర్చకులు బిచ్యానాయక్, మాధారం యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

- జనరంజకంగా శోభయాత్ర
- భక్తిశ్రద్ధలతో శమి పూజలు
- ఆకట్టుకున్న రావణ దహనం
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



ప్రజలకు పాలపిట్ట దర్శనం కల్పిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.



అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న నేతలు.

**తాండూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

తాండూరులో దసరా వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు. ఉత్సవ సమితి అధ్యక్షురాలు, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రవిగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారీ, పట్లోళ్ల బాల్‌రెడ్డి, పూజారీ పాండు, బిసి సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్‌కుమార్, ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిద పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక నెహ్రూగంజ్ లోని శ్రీ రేణుకా నాగ ఎల్లమ్మ దేవాలయం నుండి అమ్మవారి శోభయాత్ర నిర్వహించారు. అమ్మవారి చిత్ర పటాన్ని వాహనంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు మర్రిచెట్టు కూడలి నుంచి గాంధీచౌక్, భద్రేశ్వర చౌక్, మార్వాడి బజార్‌ల మీదుగా పాతతాండూరు శ్రీ భవానిమాత (భోనమ్మ) దేవాలయం వరకు జనరంజకంగా శోభయాత్ర కొనసాగింది. ఈ శోభయాత్రలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వీరశైవ సమాజం, గౌడ సంఘం సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు, వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయం దగ్గర సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత ప్రజలకు, హిందూ బంధువులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. సామూహిక దసరా వేడుకల నిర్వాహణకు కేటాయించిన భూమి, అభివృద్ధి కోసం ఉత్సవ సమితికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఒకొక్కరు. రూ. 25లక్షల చొప్పున విరాళం ప్రకటించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, వైస్‌చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా పాలపిట్ట దర్శనం కల్పించారు. పాలపిట్టను దర్శించుకుంటే ఏడాది అంతా మంచి జరుగుతుందనేది ప్రజల విశ్వాసం. ఆవెంటనే జరిగిన రావణాసుర దహనం ఆమితంగా ఆకట్టుకుంది. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నిర్వాహకులు ఏర్పాటు చేసిన రిమోట్ ద్వార రావణాసుర దహనం గావించారు. తదనంతరం శమిపూజా కార్యక్రమం నిర్వహించి ఒకరికొకరు జమ్మి పెట్టుకుని ఆలింగనంచేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు..**

దసరా పర్వదిన వేడుకలను బుధవారం తాండూరులో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. దసరా సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు చిన్నా, పెద్ద తేడాలేకుండా నూతన వస్త్రాలు ధరించి ఆనందోత్సాహల మధ్య జమ్మిని పంచుకున్నారు. తమతమ ఇళ్లలో పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి దసరా పర్వదిన వేడుకలను ఆనందంగా జరుపుకొన్నారు. ముఖ్యంగా విజయదశమిని పురష్కరించుకుని వివిద దేవాలయాల్లో ప్రజలుపెద్ద ఎత్తున బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరులోని శ్రీ కాళికాదేవి ఆలయం, భద్రేశ్వర ఆలయాలతో పాటు పలు అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ అర్చకులు దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆంతేకాకుండా కోత్త వాహనాలను ఆలయాలకు తీసుకువెళ్ళి పూజలు చేయించారు.

**శోభయాత్ర ప్రశాంతం..**

దసరా పర్వదినం సందర్భంగా హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో జరిగిన అమ్మవారి శోభయాత్ర ప్రశాంతంగా జరిగింది. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ నేతృత్వంలో పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి ఆద్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. యాత్ర కొనసాగుతున్న మార్గంలో ప్రత్యేక దృష్టి సారించారు. శోభయాత్ర జయజయ ద్వానాలు.. కేరింతల మద్య యాత్ర ముందుకు సాగింది. నెహ్రూగంజ్ లోని శ్రీ రేణుకా నాగ ఎల్లమ్మ దేవాలయం నుండి బయల్దేరిన ర్యాలి పాత తాండూరులోని బోనమ్మ గుడి వరకు కొనసాగింది. అక్కడే శమి పూజ, రావణాసుర దహనం వంటి కార్యక్రమాలు జరిగాయి. మొత్తం మీద కార్యక్రమం ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు దసరా సందర్భంగా వివిద దేవాలయాలకు భక్తులు పోటెత్తడంతో అక్కడ కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పండుగలను అహ్లాదంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆవేశంగా కాదని నిరూపించారు.

## కారు బైక్ ఢీ... ఇద్దరు యువకులు మృతి

**ఆమనగల్లు, అక్టోబర్06, ప్రభాతవార్త:** నిర్లక్ష్యం, అతివేగం ఇద్దరు ప్రాణాలను బలితీసుకుంది. రోడ్డు ప్రమాదంతో పండగ పూట రెండు కుటుంబాలలో తీరని విషాదం నింపింది. అతివేగంతో కారు బైక్‌ను ఢీ కొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. తోడళ్ళుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య తెలిపిన కథనం ప్రకారం వెల్దండ మండలం బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన కొడెల రామకృష్ణ(22) దసర పండగకు కేశంపేట్‌లోని అత్తగారింటికి వెళ్ళాడు. వేడుకలలో పాల్గొని తిరిగి బుధవారం సాయంత్రం అక్కడి నుండి కదారి మల్లేశ్ అనే యువకుడిని బిఎన్.టిఎస్. 31ఈ-8142 బైక్ వెనుక కూర్చోబెట్టుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో చింతలపల్లి గ్రామ సమీపంలో తలకొండవైపు వెళ్ళుతున్న టిఎస్08యుఎఫ్-2592 నెంబర్‌గల కారు అతివేగంతో ఎదురుగా వచ్చి రామకృష్ణ, మల్లేశ్‌లు ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృత్యువాత పడ్డారని ఎస్ఐ సుందరయ్య తెలిపారు. దీంతో రోడ్డు ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన తోడళ్ళుడు మంగళపల్లి గ్రామానికి చెందిన వసంత శ్రీను ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా అతివేగం రెండు ప్రాణాలను బలితీ సుకోవడమే కాకుండా రెండు కుటుంబాలలో తీరని వేదనకు గురి చేసిందంటున్నారు.

## రావణాసురుని బొమ్మ దహనంలో వివాదం

సిఐకు స్వల్ప గాయాలు - ఇద్దరిపై కేసు నమోదు

**యాచారం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా నిలిచే యాచారం మండలానికి పార్టీల రంగుల భాగంగా విజయదశమి ఉత్సవాల్లో రావణాసురుని బొమ్మ దహనం చేయాలని బిజెపి నాయకులు, వద్దంటూ ఎమ్మార్పీఎస్, కొందరు అధికార పార్టీ నాయకులు వైఖరి కారణంగా వివాదం జరిగినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. విజయదశమి ఉత్సవాల్లో బాగంగా ప్రతి ఏడాది నిర్వహించే రావణాసుర ప్రతిమ దహన కార్యక్రమం ఈ సంవత్సరం చేయరాదని కొందరు వివాదానికి తెరలేపారు. పోలీసులు, కొందరు నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవచ్చుని దేశవ్యాప్త కార్యక్రమాన్ని చెప్పుకొచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా రావణాసురుడు అయినటువంటి గొప్ప వ్యక్తి దహనం చేయడం సరి కాదని దుయ్యబట్టారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోషల్ మీడియా ద్వారా వారు హెచ్చరికలు జారీ చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పెట్రోల్ పోశారు. అక్కడే ఉన్న సిఐపై కొంచెం పడింది. ఆయన కాళ్లకు కొంచెం మంటలు తగలి ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. అక్కడే ఉన్న సిబ్బంది ఆయనను కాపాడి చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వరావు పరిస్థితులను పరిశీలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా దసరా వేడుకలు


షాబాద్‌లో ఓం జెండాను ఎగరవేస్తున్న సర్పంచ్


స్వామి వారి పల్లకితో జమ్మి వద్దకు వెళ్తున్న సర్పంచ్, గ్రామస్తులు


ఆర్టీసీ కాలనీలో శమీ పూజలో పాల్గొన్న భక్తులు


రైతు కాలనీలో చీరలను బహుమతిగా అందజేస్తున్న నిర్వహకులు

**షాబాద్ మండలంలో**

**షాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో బుధవారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే దసరాను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. షమి పూజ, ఆయుధ పూజలు చేశారు. మండల ప్రజలు జమ్మిని ఒకరికి ఒకరు పంచుకోని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం....**

మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిమజ్జనం చేశారు. మండలంలో షాబాద్, తాళ్లపల్లి, హైతాబాద్, సర్దార్‌నగర్, మల్లారెడ్డిగూడ, కుమ్మరిగూడ, గొళ్లూర్‌గూడ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను శోభయాత్ర నిర్వహించి, అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్, అక్టోబర్ 06,ప్రభాతవార్త:** కడ్తాల్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విజయదశమి పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు నూతన దుస్తులు దరించి షమీ వృక్షానికి సర్పంచ్ గూడురు లక్ష్మినర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి స్వామి వారి పల్లకి సేవ చేపడుతూ హనుమాన్‌ఘాట్ దగ్గర ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో మండలంలో**

**షాద్‌నగర్, అక్టోంబర్ 6, (ప్రభాతవార్త) :** దసరా పర్వదినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా దసర పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలు కాలనీల్లో, వివిధ గ్రామాల్లో ప్రజలు వేలసిన దుర్గామాత అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, సాయంత్రం ఆయా కాలనీల్లో, గ్రామాల్లో శమీపూజ, ఆయుధా పూజలు, వాహన పూజలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా శమీపూజ అనంతరం జమ్మిఆకులకు పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు.

**ఆర్టీసీ కాలనీలో :** షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీల్లో శ్రీ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శమీ పూజలు నిర్వహించారు. అనంతరం రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో ఆర్టీసీ కాలనీ అనుబంధ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రావణ దహన కార్యక్రమాలను వీక్షించారు. చిన్నారులు సహితం ఆందోత్సవాల మధ్య దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ, అభివృద్ధి కమిటీ సభ్యులు సుధీర్ తదితరులు హాజరయ్యారు.

**ఈశ్వర్ కాలనీలో :** మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కాలనీ అధ్యక్షుడు కొప్పునూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో దరస వేడుకలను వైభవంగా నిర్వహించారు. కాలనీలో కొలువు దీరిన అమ్మవారికి నియమనిష్టాలతో దేవినవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి వద్ద గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించడంతో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా నిర్వహికులు బతుకమ్మలను ఆడినా మహిళలకు అమ్మవారి చీరలను బహుమతిగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమంలో ఈశ్వర్ కాలనీ, న్యూభాగ్యనగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, సిండికేట్ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రావణ దహణ కార్యక్రమాన్ని వీక్షించారు.

**బంగారు మైసమ్మ ఆలయంలో :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో బైపాస్‌లో వెలసిన బంగారు మైసమ్మ ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అందెమోహన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేశారు. దసరా పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... అమ్మవారి దీవెల వల్ల ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, ఆశోక్, అందె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కోటమైసమ్మ ఆలయంలో :** దసరా పండుగ సందర్భంగా మైసమ్మ ఆలయంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణల నడుమ దసరా మండపంలో అమ్మవారిని ఆశీనులను చేసి శమీవృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుష్ట గ్రహాలు నశించడమే కాకుండా దేశం సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో విరాజిల్లాలనే ఉద్దేశ్యంతో జమ్మి చెట్టుకు భక్తులు తమ మనసులోని కోరికను ఒక కాగితం మీద రాసి చెట్టు కొమ్మలకు కట్టి నమస్కరించారు. జమ్మి ఆకులను పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదం పొందారు. రైతు కాలనీలో రావణ దాహన కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. రాక్షసుడు రావణాసురుడికి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిప్పు అందించి రావణుణ్ణి వధించి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. బతుకమ్మలు ఆడి గెలుపొందిన వారికి చీరలను, నగదును బహుమతిగా అందజేశారు.

**కొత్తూర్‌లో**

**కొత్తూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా విజయదశమి దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. కొత్తూర్ పురపాలక పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం దసరా పండుగ సందర్భంగా సాయంకాలం శ్రీశివమారుతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయకేతనం జెండా ఎగురవేశారు. పట్టణవాసులతో కలిసి జమ్మి చెట్టు వద్దకు వెళ్లి వేద పండితులు నాగరాజ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రేమ అప్యాయాలతో ఒకరినొకరు అలయ్ బలయ్ తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో జె.సుదర్శన్‌గౌడ్, జనార్ధన్‌చారి, బ్యాగరి యాదయ్య, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, నాగరాజుచారి, శివచారి, శ్రీనివాస్‌చారి, నరసింహ్మా, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, బండి శ్రావణ్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గ్రామ సర ్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దసరా మహోత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని మహిళలంతా బతుకమ్మ ఆట పాట సంబరాలను నిర్వహించారు. ఆయుధ పూజ, షమీ పూజ నిర్వహించారు. బంధుమిత్రులు ఆలింగనం చేసుకుంటూ అలయ్ బలయ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుదవారం విజయధశమి పండుగను ఘనంగ జరుపుకున్నారు. గ్రామాలలో సాయంత్రం జమ్మి చెట్టుకు పూజలు చేశారు. జమ్మి ఆకులు ఒకరికొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో గల దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను గ్రామ పెద్దలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, అక్టోబర్06, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య బుధవారం దసర పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంస్కృతి సంప్రదాయాలకనుగుణంగా కుటుంబ సభ్యుల మధ్య పండగను జరుపుకుని ఒకరికొకరు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక మున్సిపాలిటి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకు ముందు గాంధిచౌక్ వద్ద జమ్మి పూజ నిర్వహించగా, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపాల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్‌మెంబర్లు, ప్రజాప్రతినిధులు హాజరైనారు. అనంతరం బాణాసంచాలను కాల్చుకుంటూ కళాశాల మైదానం వరకు ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్ళారు. రావణ దహనం కార్యక్రమ స్థలిలో ఆకాశంలో పేలిన బాణాసంచాలు చూపరులను కనువిందు చేశాయి. భారీ సంఖ్యలో తరలి వచ్చిన జనంతో కళాశాల మైదానం కిక్కరిసిపోయింది. ఎక్కడ చూసిన జనం గుంపులు గుంపులుగా నిలుచుని వేడుకలను ఆస్వాధించారు. అనంతరం రావణ కటౌట్‌ను బాణాసంచాలతో దహనం చేసి వేడుకలను ముగించారు. మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీరాముని కటౌట్ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నది. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ జాల ఉపేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సుందరయ్యలు పోలీసుబందోబస్తును ఏర్పాటు చేశారు.


విజయదశమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, బిలకంటి శేఖర్‌రెడ్డి


జమ్మి చెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు


ఆమనగల్లులో రావణదహన కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జనం


కొందుర్గులో లక్ష్మీ నరసింహా స్వామి ఊరేగింపు

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, అక్టోంబర్ 6, (ప్రభాతవార్త) :** మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం నాడు దసరా సంబరాలను ఆనందోత్సవాల మధ్య భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. కొందుర్గులోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామి వారిని పల్లకిపైన ఊరేగింపుగా పెండ్యాల గుట్ట వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ జమ్మి పూజ చేశారు. ఒకరికి ఒకరు జమ్మి పెట్టుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ఆటపాటలు ఆడుకుంటూ ర్యాలీగా దేవాలయానికి చేరుకున్నారు. స్వామి వారిని చూడటానికి ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి దర్శించుకున్నారు. ర్యాలీలో శివనాగుల బృందం కోలాటలతో పాటలు పాడారు. రాత్రి దేవాలయ ఆవరణలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలో ప్రజలు దసరా పండుగలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న చెరువులు, కుంటలు


నందికాపర్తి కాముని చెరువు నుండి అలుగు వరద పారుతున్న దృశ్యాన్ని తిలకిస్తున్న గ్రామస్తులు

**యాచారం, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు నిండి ఉప్పొ ంగుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు ఉప్పొంగి అలుగులు పారుతున్నాయి. రోడ్లపై చెరువుల అలుగు నుండి భారీ ఎత్తున వరద నీరు రావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ అడుగు ప్రాంతంలో రోడ్డుపైన వాహనాలు కొట్టుకుపోతున్నాయి. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత గ్రామపంచాయితీలో ప్రజాప్రతినిధులు, అధికారులు సూచన చేశారు.

**నూతన టీ వరల్డ్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**కొత్తూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్ చేగూర్ ఎక్స్ రేడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టీ వరల్డ్ షాప్‌ను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. టీ వరల్డ్ సభ్యులు శ్రీనివాస్ సుమాన్ వివేక్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీసర్పంచ్ ఏనుగు జనార్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, రవినాయక్, మేకల రాఘవేందర్‌యాదవ్, శివ ఉన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎంపీపీ

**కొత్తూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

చెడు మీద మంచిని సాధించి విజయానికి ప్రతీకగా విజయదశమి దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఒకరికి ఒకరు కలుసుకుని ప్రేమ అప్యాయతలతో పండుగ శుభాకాంక్షలు తెలిపి అన్ని సందర్భాల్లో విజయాలు సాధించాలని తెలుపుకుంటారు. అందులో భాగంగా గురువారం కొత్తూర్ మండలం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను ఏక్లాస్‌ఖాన్‌పేట్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మల్లాపూర్ ఉపసర్పంచ్ పిన్నింటి హరితరెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడి దర్శన్,టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జయేందర్‌రెడ్డి ఉన్నారు.

## బిఆర్ఎస్ సంబురాలు


ఆమనగల్లులో బాణాసంచా కాల్చుతున్న జడ్పిటిసి అనురాధపత్యనాయక్

**ఆమనగల్లు, అక్టోబర్06, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాలలో రంగప్రవేశం చేస్తుందని పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించగానే ఆమనగల్లు మండల కేంద్రంలో గులాభి పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. జడ్పిటిసి అనురాధపత్యనాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ రహదారిపై గల రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరించినట్లుగానే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, మున్సిపాలిటీ కన్వీనర్ నేనావత్ పత్యనాయక్, సయ్యద్ ఖలీల్, ఎనుముల రమేశ్, టి.రామకృష్ణ, గుత్తి బాలస్వామి, వడ్డె వెంకటేశ్, దోనాదుల కుమార్, పూసలి సత్యం, మల్లేశ్‌నాయక్, గుత్తి శేఖర్ తదితరులు ఉన్నారు.

## వెంకటాపూర్,చెన్నంపల్లి గ్రామాలకు మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తా : రఘుమారెడ్డి


రఘుమరెడ్డిని అభినందిస్తున్న జడ్పిటిసి

**తలకొండపల్లి అక్టోంబర్6,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ ,చెన్నంపల్లి గ్రామ ప్రజలకు రాఘుమారెడ్డి తమ సొంత డబ్బులు 20లక్షల రూపాయలతో గ్రామస్తులకు మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించి గ్రామ పంచాయతీకి అప్ప చేస్తాను అని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ..పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఒక మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన రఘుమరెడ్డిని అభినందించి సన్మానించారు.అనంతరం రఘుమారెడ్డి మాట్లాడుతూ...మా నాన్న కీర్తశేషులు బుసిరెడ్డి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థకంగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నాను అని చెప్పారు.కార్యక్రమంలో ఎంపిటిసి సునీత సుదర్శన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ టి.శేఖర్ గౌడ్,మొగిలి శేట్టి జగన్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గొర్రె అంజయ్య,ఢిలీ అంజయ్య,సోప్పరి శేఖర్,సొప్పరి శ్రీను,సొప్పరి మహేష్,సొప్పరి మల్లేష్,యువ నాయకుడు గౌతిరెడ్డి,రాఘవేందర్ రెడ్డి,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మృతి చెందిన డ్రైవర్స్ యూనియన్ కమిటీ సభ్యులకు ఆర్థిక సాయం**

**తలకొండపల్లి అక్టోబర్6,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో డ్రైవర్స్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు.యూనియన్ సభ్యులు అయినటువంటి తుపాకులు కృష్ణయ్య,బూరమోని తిరుపతయ్య మృతి చెందాటంతో వెల్జాల్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో చర్చించి తిరుపతయ్య కుటుంబ సభ్యులకు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా ఇటివల లారీపై నుంచి కింద పడి ప్రమాదానికి గురైన బోయ రవికి యూనియన్ తరుపు 10వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


మృతుల కుటుంబ సభ్యులకు సాయం చేస్తున్న దృశ్యం

# షాద్‌నగర్‌లో టీఆర్ఎస్ నాయకుల సంబరాలు...

**షాద్‌నగర్, అక్టోంబర్ 6, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని జాయతీ పార్టీగా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమాని, ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాన్ని ప్రతి టీఆర్ఎస్ నాయకుడు స్వాగతిస్తున్నారని షాద్‌నగర్ టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా ప్రకటించడంతో షాద్‌నగర్ పట్టణంలో టీఆర్ఎస్ నాయకుల సంబరాలు అంబరాన్ని తాకాయి. ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ముఖ్యకూడలీలో బాణసంచాలతో, టపాసులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఫరూక్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్ తదితర టీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై సంబరాలు జరుపుకొని ఒకరికి ఒక్కరు స్వీట్లు తిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుండటంతో, కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, వారి అభిలాష మేరకు టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారని అన్నారు. దేశంలో బీజేపీ పార్టీ అవలంబిస్తున్న తీరుతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పాడిందని, బీజేపీ పార్టీని అడ్డుకోవాలంటే అది ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో రాణిస్తుందని వారు ఆశభావం వ్యక్తం చేశారు.

కేసీఆర్ అడుగుజాడల్లోనే ప్రతి టీఆర్ఎస్ నాయకుడు నడుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, చిల్కమర్రి రవీందర్‌రెడ్డి, గుండు ఆశోక్, నక్కల వెంకటేష్‌గౌడ్, చంద్రశేఖరప్ప, నందకిషోర్ తదితర టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు

**PUBLIC NOTICE**

The General Public hereby informed that to **DASAM PHANI KUMARI W/o DASAM SRINIVASA RAO,** aged about 46 years, Occ: House Wife, R/o H.No. 2467, Old MIG BHEL, Serilingampally, Gachibowli, Rangareddy Distirct, has approached the Shriram City Union Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put her documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **DASAM PHANI KUMARI W/o DASAM SRINIVASA RAO,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Piece and Parcel of the Open Land bearing Plot No.189, admeasuring 120 Sq.Yds., in Sy.Nos. 88/U, 94/Ru, RUU, LU, 95/RUU, LU, 96/RU, RUU, LU, 97/RU, RUU, LU & 98/UU, RU, RUU, RUUU of JB's Green Medows, (HMDA), Situated at Kongara Kalan Village, Ibrahimpatan Revenue Mandal, Rangareddy District, Previously Under Kongara Kalan Grampanchayat, Presently Under Adibatla Municipality., and bounded by: **Boundaries of Plot No.189:** North: Plot No.190, South: Plot No.188, East: 30' Wide Road, West: Plot No.216.

**Sd/- R. VENKATESHWAR RAO**
Advocate
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: 9391093566, 8519985749.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు


నాగర్‌గూడలో ఉదృతంగా ప్రవహిస్తున్న ఈసీవాగు


మేడిగడ్డ-శంకర్‌కొండ గ్రామాల మధ్య ఉదృతంగా పారుతున్న ఉన్న కత్వా వాగు

**షాబాద్ మండలంలో**

**షాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో బుధవారం రాత్రి నుండి ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, కుంటలు నిండి ప్రవహిస్తూ చెరువులు అలుగులు దుంకుతున్నాయి. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పల్లపు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునుగుతున్నాయి. ఈసీ నది పరిసరాల్లోని పంట పొలాలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. పండ్లు, కూరగాయాలు, పూల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. పత్తి, వరి ధాన్యపు పంటలకు తెగుళ్లు సోకే అవకాశం ఏర్పడిందని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. సకాలంలో సరైన యాజమాన్య పద్దతులు పాటించి పంటలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**ఆమనగల్లు పట్టణంలో**

**ఆమనగల్లు, అక్టోబర్06, ప్రభాతవార్త:** వరుసగా కురుస్తున్న భారీ, మోస్తారు వర్షాలతో ఆమనగల్లు తడిసి ముద్దయితుంది. చెరువులు కుంటలలోకి వరద నీరు చేరుతూ అలుగు పారుతున్నాయి. ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువు దాదాపు రెండు నెలలుగా అలుగు పారుతున్నది. మేడిగడ్డ-శంకర్‌కొండ గ్రామాల మధ్య ఉన్న కత్వా వాగు సైతం అలుగు పారుతుంది. గురువారం ఆమనగల్లు మండలంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో చెరువులు, కుంటలలోకి వరద నీరు వచ్చి చేరగా అలుగులు మరింత ఉదృతంగా పారాయి. దీంతో పండగలకు గ్రామాలకు చేరుకున్న ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చెరువులు, కుంటలను తిలకించి సందడి చేశారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో గురువారం కుండపోత వర్షం కురిసింది. మండలంలో కురిసిన వర్షానికి వాగులు పొంగి పారాయి. చెరువులు అలుగులు పారిపొంగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురువడం వల్లన ప్రజలు ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటి వరకు ఎలాంటి పంట, ఆస్థి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.


వర్షపు నీరుతో పారుతున్న రావిర్యాల వాగు

## కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు...

-పార్టీలోకి ఆహ్వానించిన కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



కాంగ్రెస్ కార్యకర్తలను టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గోకఫస్లవాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సుమారు 50 మంది వరకు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు బెల్లం విజయబాబు, బెల్లం వెంకటప్ప, బొడ్డు శ్రీనివాస్, బెల్లం భీమప్ప, నేకనీ రాములు, నేకనీ చంద్రప్ప, వినోద్, జంగం అంజప్ప, శ్యాంసుందర్, మున్నా, కృష్ణ పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రమోద్‌రావు, మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నరోత్తంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పకిరప్ప తదితరులు పాల్గొన్నారు.

### నరేందర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



నరేందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ప్రముఖ సిని గేయ రచయిత, పెద్దేముల్ జడ్‌పిహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ద్యావరి నరేందర్‌రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల రొడ్డు ప్రమాదానికి గురై కొలుకుంటున్న విషయము తెలుసుకొని బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్. నారాయన్‌రెడ్డి జన్మదినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఎస్. నారాయన్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, జమాల్ ఖాన్, మధుసుధన్‌రెడ్డి, రాజురెడ్డి, కొమ్ము లాల్‌రెడ్డి, మంబాపూర్ సర్పంచ్ ఆర్, శ్రావన్ ఉన్నారు.

### కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబరాలు



కొడంగల్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ సంబరాల్లో పాల్గొన్న నాయకులు

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ అవిర్బావ సంబరాలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఉదయం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావుయాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు వేడుకలను జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యకర్తలు, నాయకులు బాణసంచా కాలుస్తు సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 14 సంవత్సరాల సుధీర్ఘ పోరాటంతో తెలంగాణాను సాధించిన సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు బంగారు తెలంగాణాకు బాట వేసి ప్రస్తుతం దేశ రాజకీయాల్లో రాణించాలన్నారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ సారధ్యంలో దేశంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, మండల కోఆప్షన్ సభ్యులు ముక్తార్‌లతో పాటు నాయకులు దత్తురెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, బాకారం అరుణ్, నవాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### వస్త్ర దుకాణంలోకి చేరిన వరదనీరు

-రూ.30వేల ఆస్తి నష్టం



బట్టల దుకాణంలోకి చేరిన వరదనీటిలో తడిసిపోయిన బట్టలు

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

కొడంగల్ మండలంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని ఓ బట్టల దుకాణంలోకి వరదనీరు చేరుకొని అమ్మకానికి ఉంచిన కొత్త బట్టలు తడిసిపోవడంతో తీరని నష్టం వాటిల్లిందని దుకాణం యజమాని శంకర్ వాపోయాడు. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు.. పట్టణంలోని ప్రధాన రోడ్డుపై శంకర్ బట్టల దుకాణాన్ని నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో అల్పపీడన ద్రోణీ ప్రభావంతో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి బట్టల దుకాణంలోకి వరదనీరు చేరుకోవడంతో సుమారు రూ.30వేల విలువ చేసే బట్టలు తడిసిపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బట్టల దుకాణం యజమాని శంకర్ కోరారు.

### ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 06, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుదవారంతో ముగిశాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల, వీరన్నపేట, చేగిరెడ్డి ఘనాపూర్, చౌదరిగూడ, తుమ్మలపల్లి, తదితర గ్రామాల్లో అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు కొలాటాలు వేస్తు సందడి చేశారు. మహిళలు బతకమ్మలు వేస్తు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి రథోత్సవం ఊరేగింపు



శమిచెట్టుకు పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



శమి వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

# ఘనంగా విజయదశమి వేడుకలు

**కొడంగల్ మండలంలో**

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ తిరుపతిగా పేరొందిన కొడంగల్ వెంకటేశ్వర దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తు బస్టాండ్ సమీపంలోని మండపానికి తీసుకువచ్చారు. అనంతరం అక్కడే పూజల అనంతరం పారువేట ఉత్సహంలో భాగంగా ఏర్పాటు చేసిన శమి(జమ్మి) చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం జమ్మి ఆకులను ఒకరికొకరు పంచుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాండవుల వేశాధారణతో ప్రత్యేక ఆకర్శణతో ఆకట్టుకున్నారు. అంతకుముందు ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం మాదిరిగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కుటింబీకులు గుర్రంపై ఊరేగుతు స్థానిక మహదేవుని ఆలయం ముందు ఏర్పాటు చేసిన శమ్మి(జమ్మి) చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులతో ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, నిజలింగప్ప దేశ్‌ముఖ్, శివరాజ్ పాటిల్, మిఠాయి రాజు, శ్రీనివాస్‌గౌడ్, మురారి వశిష్ట తదితరులు పాల్గొని ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా వేడుకలను పిల్లాపాపలతో కలిసి వచ్చి తిలకించారు. అలాగే మండల పరిధిలోని రుద్రారం, హస్నాబాద్, అంగడిరాయిచూర్, రావులపల్లి, పెద్దనందిగామ, కస్తుర్‌పల్లి, ఊడిమేశ్వరం, పర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రజలు దసరా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాజీ జడ్పీవైస్ చెర్మేన్ క్రిష్ణ, సర్పంచ్‌లు పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజలుః**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజలు నిర్వహించారు. అమ్మవారి చిత్రపటం ముందు ఆయుధాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవ రణలో పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎస్ఐ రవిగౌడ్‌తో పాటు పోలీసు సిబ్బంది తదితరులు పూజలు నిర్వహించారు.

**నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దసరా శుభాకాంక్షలుః**

దసరా పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యేను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసేందుకు తరలివచ్చిన వారికి శమి ఆకులతో దసరా శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నాయకులతో కిటకిటాడింది.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో బుదవారం విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాలలోని దేవాలయాల నుంచి ఊరెగింపుగా వెళ్ళి శమి వృక్షానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తల్లిదండ్రుల, పెద్దల పాదాలకు నమస్కరించి వారి ఆశీర్వచనాలను పొందారు. కొత్త బట్టలు ధరించి పిండి వంటలు ఆరగించారు.

## అలయ్ - బలయ్‌లో బిజెపి నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, అక్టోంబర్ 6, (ప్రభాతవార్త) :** విజయదశమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని హరియాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏర్పాటు చేసిన అలయ్-బలయ్ కార్యక్రమానికి షాద్‌నగర్ బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. గురువారం నిర్వహించిన అలయ్ - బలయ్ కార్యక్రమానికి షాద్‌నగర్ నాయకులతో కలిసి శ్రీవర్ధన్‌రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను, ఎంపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవిందర్‌ను, ఇంద్రసేనారెడ్డి తదితరులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతిఏటా తెలంగాణలో అత్యంత పెద్ద పండగగా జరుపుకునే పండగ దసరా పండుగా అని ఆయన అన్నారు. చేడుపై మంచి విజయం సాధించిన రోజుగా ప్రతి ఒక్కరు ఎంతో వైభవంగా ఈ దసరా పండుగను జరుపుకుంటారుని అన్నారు. ఇలాంటి పండగను పురస్కరించుకొని హరియాణ గవర్నర్ దత్తాత్రేయ అందరు వేదికపై జరుపుకోవాలనే ముఖ్యఉద్దేశంతో అలాయ్ బలయ్ కార్యక్రమాన్ని చేపట్టారని, ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు హాజరై అలయ్ బలయ్ చేసుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి తరలి వెళ్లిన వారిలో శ్రీనివాస్, శివకృష్ణ తదితర బీజేపీ నాయకులు ఉన్నారు.



రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో అలయ్-బలయ్ తీసుకుంటున్న శ్రీవర్ధన్‌రెడ్డి.

## ఘాన్సిమియాగూడ అమ్మవారి చీర రూ.22,500



**శంషాబాద్ అక్టోబర్6, ప్రభాతవార్త :** ఘాన్సిమియా గూడ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాని నవరాత్రులు పూజలు అందుకున్న అనంతరం అమ్మవారి చీరను వేలం వేశారు. ఈ చీరలు ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ ముదిరాజ్ రూ. 22,500 ఖరీదు చేశారు. అమ్మవారి చీర కోసం వేలం పాట నిర్వహించగా చివరికి రామనాథం దీనిని కైవసం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజరులు శ్రీశైలం, మల్లిఖార్జున్, జూనియర్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్, గ్రామపంచాయతీ సభ్యులు నరేష్ ముదిరాజ్, దేవల్లె సుజాత, మల్లేష్ గౌడ్, సుమలత, శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు జిల్ల వెంకటేష్, రాంబాబు, అనిత, వెంకటేష్, తోక మహేందర్ రెడ్డి, బండారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలుపుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని పలువురు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని ఆయన నివాసంలో గురువారం కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపిన వారిలో కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డి. బిక్షపతి గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, అవుశాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంకెని శంకర్ గౌడ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు కందుల కుమార్ ముదిరాజ్, పాలడుగు సందీప్ రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యేను కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు.

## విద్యుత్ స్తంబానికి ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**తాండూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త :** విద్యుత్ స్తంబానికి ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం తాండూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఇందకు సంబంధించి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. కర్ణాటక రాష్ట్రం కుంచారం తాలుకా, పోసారం గ్రామానికి చెందిన జెన్నారం అంజప్ప(26) లేబర్‌గా పనిచేస్తుంటాడు. గత రెండేళ్ల క్రితం భార్య, పిల్లలతో కలిసి తాండూరుకు వలసవచ్చాడు. తాండూరు పట్టణంలోని మల్‌రెడ్డిపల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత శనివారం ఊరికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం తాండూరు నుంచి నారాయణపూర్ వెళ్లే రైల్వే మార్గంలో ఓ విద్యుత్ స్తంబానికి తను వేసుకున్న షర్టుతో ఉరేసుకొని కనిపించాడు. గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుని వివరాలను తెలుసుకొని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే, అంజిలప్ప ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్యేను ప్రకాష్ గౌడ్‌ను కలిసిన శివాజీ



మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న శివాజీ, తదితరులు

**శంషాబాద్ అక్టోబర్6, ప్రభాతవార్త :** శంషాబాద్ మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మల్కారం సహకార సంఘం డైరెక్టర్ ఈరే కార్ శివాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గురువారం కలిసి పుష్పగుచ్చని అందజేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంలు తెలియజేశారు. వారిని కలిసి వారిలో ఈరేకార్ శివాజీతో పాటు కే. గణేష్, కన్నా, దేవేందర్, భాన్ , టిల్లు, మల్లేష్, తదితరులు ఉన్నారు.

## తాటిపర్తిలో ఆర్థిక సహాయం

**యాచారం, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో ఇటీవల ఎర్రగుంట చెరువులో పడి నలుగురు చిన్నారులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు గురువారం భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భాదిత కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, ప్రకృతి విపత్తు కింద వచ్చే రూ. 3 లక్షలు ఇచ్చి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు దార దశరథ, రాజు, వెంకటేష్, రామనాథం, పెరుమాండ్ల శివ, చిలుకల బుగ్గరాములు, దార జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు నగదు అందజేస్తున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు

## ప్రకాష్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ నాయకులు



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ అక్టోబర్6, ప్రభాతవార్త :** విజయదశమి పర్వదినం సందర్భంగా శంషాబాద్ మండలం, మున్సిపల్ నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంటికి వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి, మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నీరటి తన్విరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్యనాయకులు వెళ్లి శుభాకాంక్షతుల తెలియజేశారు. ప్రకాష్ గౌడ్‌ను కలిసిన వారిలో మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, పార్టీ నాయకులు వట్టెల సతీష్ యాదవ్, దేవరకొండ రమేష్ యాదవ్, కొత్త మాధవి యాదగిరి రెడ్డి, చెన్నం అశోక్, జిట్టె సిద్దులు, పారేపల్లి శ్రీనివాస్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, మేకల వెంకటేష్, తదితరులు ఉన్నారు.



టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మారుస్తూ సీఎం కేసీఆర్ ప్రకటన చేయగానే పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు అన్నోజిగూడలో బుధవారం బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం. ( ఘట్‌కేసర్ రూరల్, ప్రభాతవార్త )

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు

**పూడూరు మండలంలో**

**పూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామం వద్ద ఈసీనది (పెద్దవాగు) పొంగి పొర్లింది. బుధవారం రాత్రి ఎగువన మండలం పరిధిలోని మంచన్‌పల్లి, కంకల్, మరియాపూర్, మాటుగూడ, పూడుగుర్తి, కద్మూరు, చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ఈసీనది (పెద్దవాగు)లో గురువారం ఉదయం ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగింది. దీంతో కద్మూరు గ్రామ సమీపంనుండి ప్రవహించే ఈనది (పెద్దవాగు)పై వంతెన లేకపోవడంతో వరద ఉధృతికి ఈ ప్రాంతం గుండా ప్రయాణించేవారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, అదేవిదంగా మండలంలోని మన్నెగూడ, పూడూరు, సోమన్‌గుర్తి, రాకంచెర్ల, దేవనోనిగూడ, కెరవెళ్లి, సిరిగాయపల్లి, పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్, కుత్బుల్లాపూర్ మేడికొండ, చెన్‌గోముల్, అంగడిచిట్టంపల్లి, బాకాపూర్, తదితర గ్రామాల్లో ఓ మోస్తరుగా కురిసిన వర్షానికి సాకెరోనివాగు, బెండ్లవాగు, మోగిళ్లవాగు, ఒంపుఒడ్కు, మామిళ్లఒడ్క తదితర వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఆకాశం మేఘావృతమై ఉంది.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, అక్టోబర్6, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా బంగాళఖాతంలో ఏర్పాడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీవర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు, పలుగ్రామాల్లో ఇళ్లలోకి వర్షాపు నీరు చేరాయి. మండల పరిధిలోని తుంకిమెట్ల అనుబంధంగా ఉన్న బంగారుపల్లె(మాలేకాడిబావి) నుండి తుంకిమెట్లకు చెరువు అలుగు పారడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అలుగు పారుతున్న ప్రతిసారి కూడా అక్కడి ప్రజలకు తీవ్రిబ్బందులు ఏర్పాడుతున్నాయి. అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్ళేందుకు, పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య చాలా రోజుల నుండి ఇలాగే ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం లేదని అక్కడి ప్రజలు తమ అవేదనను వ్యక్తం చేశారు. బురాన్‌పూర్ నుండి మదన్‌పల్లికి వెళ్ళే రహదారి గత వర్షాలకు కోతకు గురికావడంతో వెంటనే స్పందించిన ప్రజప్రతినిధులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మట్టిపోసి తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులులేకుండా చేశారు. తుంకిమెట్ల నుండి బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు వెళ్లే రహదారి బొంరాస్‌పేట్ పెద్ద చెరువు అలుగునీరు తీవ్ర స్థాయిలోపారడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పాడింది. అలాగే మెట్లకుంట నుండి బుర్రితాండ రహదారి మధ్యలో ఉన్న ఎల్లమ్మ వాగు మెట్లకుంట చెరువు అలుగుపారడంతో వంతెనపై నుండి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాకరవాణి ప్రాజెక్టు అలుగుపారడంతో ఏర్పుమళ్ళ గ్రామం నుండి కాకరవాణితాండకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. మహంతిపూర్ నుండి ప్రజలు మండల కేంద్రంకు రావడానికి ఇబ్బందిగా మారింది, గ్రామం నుండి బయట కువెళ్లెందుకు అవకాశంలేకుండా మండల కేంద్రం వైపు కాకరవాణి తీవ్రరూపంలో ప్రవహించడం తాండూర్ వెళ్ళేందుకు వీలులేకుండా మరొక్కవాగు ప్రవహించడంతో మహంతిపూర్ ప్రజలు రాకపోకలకు తీవ్రిబ్బందులను ఎదుర్కోంటున్నారు. తమ గ్రామానికి ఒక వంతేనను నిర్మించాలని సర్పంచ్, గ్రామప్రజలు అనేకసార్లు మండల సర్వసభ్య సమావేశంలో, అధికారులకు విన్నవించిన ఫలితంలేదని గ్రామప్రజలు అన్నారు. బుధవారం రాత్రి నుండి కురుస్తున్న భారీవర్షాలకు రైతులు వేసిన వేరుశనగ నేలలు కోతకు గురికావడంతో వేరుశనగ విత్తనాలు నీటిలో కొట్టుకుపోయాయి

**పెద్దేముల్ మండలంలో**

పెద్దేముల్, అక్టోబరు 6, ప్రభాతవార్త: బుదవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేముల్ మండలం గాజీపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా రాకపోకలు నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు గాజీపూర్ వాగుపై వంతెన నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఫలితం లేకపోయింది. ప్రతి సారి వర్షం పడిందంటే చాలు గాజీపూర్ వాగు వంతెనపై ప్రవహిస్తు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఆయా గ్రామాల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన వంతెనను వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న గాజీపూర్ వాగు



పూడూరు మండలం కద్మూరు వద్ద పారుతున్న ఈసీనదీ



తీవ్రస్థాయిలో ప్రవహిస్తున్న వాగు.



ఇంటిలోకి చేరిన వర్షాపునీరు